# విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

బళ్లారి రూరల్: విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా వెళ్లాలని ఏసీసీ లేడీస్‌క్లబ్ అధ్యక్షురాలు మోనికా భగత్ తెలిపారు. కుడతిని ఏసీసీ సిమెంట్స్, ఫోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన డ్రాయింగ్ పోటీల కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇంట్లో ఉన్నప్పుడు పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.



బహుమతులను అందిస్తున్న మోనికా భగత్

డ్రాయింగ్ పోటీల్లో భాగంగా వీణివీరాపురం, కుడతిని, సిద్దమ్మనహళ్లి గ్రామాలకు చెందిన 4 నుంచి 9వ తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులకు పరిశుభ్రత, సురక్షతపై డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏసీసీ సీఎస్ఆర్ మేనేజర్ రామాంజులు, సేఫ్టీమేనేజర్ అభిషేక్ బిస్వాస్, సేఫ్టీ అసిస్టెంట్ మేనేజర్ శంకరగౌడ, ఫోర్డ్ సంస్థ ప్రముఖుడు లక్ష్మీనారాయణ, ఏసీసీ లేడీస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.